## మీరు ఒంటరి వారు కాదు. అవసరమైన సహాయం, మార్గదర్శకత్వం పొందండి.

### మీ పిల్లలకు బాగా ఉపయోగపడే పద్ధతుల్లో సహాయం అందించండి.

- ✓ పిల్లల అవసరాలకు తగిన పద్ధతులను రూపొందించి, కుటుంబ సభ్యులందరినీ భాగస్వాములను చేయండి.
- ✓ ఒకేసారి ఒక సరదా కార్యకలాపంలో పాల్గొనేలా ప్రోత్సహించండి.
- ✓ ప్రతిరోజూ పిల్లలతో కలిసి పుస్తకాలు చదవండి.
- ✓ పిల్లలతో మనసు విప్పి, తరచుగా మాట్లాడండి.
- ✓ ప్రవర్తనా సవాళ్లకు ఓపికగా, అర్థం చేసుకుంటూ స్పందించండి.
- ✓ హాని కలిగించని ప్రవర్తనలను పట్టించుకోకుండా, ముఖ్యమైన విషయాలపై దృష్టి పెట్టండి.
- ✓ ADHD ఉన్న పిల్లలకు సరైన మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రేమపూర్వక సహకారం ఎంతో ముఖ్యం.

---

### గుర్తుంచుకోండి – ADHD ఉన్న వ్యక్తులు -

- ✓ క్రమబద్ధమైన, ముందుగా ఊహించగలిగే దినచర్య పిల్లలకు ఉపయోగపడుతుంది.
- ✓ పనులను చిన్న చిన్న, స్పష్టమైన దశలుగా వివరించండి.
- ✓ సమస్యలను పరిష్కరించుకోవడం, పనులను క్రమబద్ధంగా చేసుకోవడంలో పిల్లలకు తోడ్పడండి.

---

### మీ ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ, మీ పట్ల శ్రద్ధ చూపండి.

- ✓ ఇతర పిల్లల అవసరాలపై కూడా శ్రద్ధ చూపండి.
- ✓ చురుకుగా ఉండటంతో పాటు విశ్రాంతి తీసుకోవడానికి సమయం కేటాయించండి.
- ✓ జీవిత భాగస్వామితో, కుటుంబ సభ్యులతో మంచి సంబంధాలను కొనసాగించండి.

---

### మీ సమాజానికి మీ వంతు సహాయం చేయండి.

- ✓ దగ్గరలోని తల్లిదండ్రుల సహాయక బృందంలో చేరండి.
- ✓ ఇతర తల్లిదండ్రులతో మీ అనుభవాలను పంచుకోండి.
- ✓ ADHDపై అవగాహన పెంచి, అపోహలను తొలగించండి.

## ADHD అనేది “నయం" చేయాల్సిన లోపం కాదు. ఇది ఆలోచించే విధానం, ప్రపంచాన్ని అర్థం చేసుకునే తీరులో ఉండే భిన్నత్వం.

- ADHDను పూర్తిగా నయం చేస్తామని చెప్పే తప్పుడు ప్రచారాల పట్ల జాగ్రత్తగా ఉండండి.
- సరైన సమాచారం, పరిశోధనల ఆధారంగా సూచించిన పద్ధతులతో పిల్లల ఎదుగుదలకు తోడ్పడండి.
- ADHD గురించి తెలుసుకుంటూ, మీ పిల్లల అవసరాలకు తగిన సహాయం అందేలా ముందుండండి.

### ADHD అవగాహన నెల – అక్టోబర్

ADHD AWARENESS MONTH OCTOBER

- సరైన సమయంలో సహాయం, కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయుల తోడ్పాటు ఉంటే, ADHD ఉన్న పిల్లలు తమ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకుంటూ విజయవంతమైన జీవితాన్ని గడపగలరు.
- ADHD నిర్ధారణ వారి సంతోషానికి, శ్రేయస్సుకు అడ్డంకి కాకూడదు.


Call us at
+91 84484 48996

www.nayi-disha.org

Feel free to write to us with your suggestions or queries, at
contactus@nayi-disha.org

@nayidisharesourcecentre


Nayi Disha
Where Hope Meets Courage

# అటెన్షన్ డెఫిసిట్ హైపరాక్టివిటీ డిజార్డర్ (ADHD)

## ఫ్యాక్ట్ షీట్

### ADHD అంటే ఏమిటి?

ADHD అనేది నాడీ అభివృద్ధికి సంబంధించిన ఒక పరిస్థితి. ఇందులో పిల్లల వయస్సుకు తగిన విధంగా ఏకాగ్రత పెట్టడం, తమ స్పందనలను నియంత్రించుకోవడం, పనులను క్రమబద్ధంగా చేసుకోవడం వంటి అంశాల్లో భిన్నత్వాలు కనిపించవచ్చు.

**ఆలోచించకుండా వెంటనే స్పందించడం లేదా చుట్టూ కనిపించే కొత్త విషయాల వైపు త్వరగా దృష్టి మళ్లడం జరగవచ్చు.**

**వయస్సుకు తగిన స్థాయిలో ఒక పనిపై దృష్టి పెట్టడంలో ఇబ్బంది ఉండవచ్చు.**




**ఇతర పిల్లలతో పోలిస్తే ఎక్కువగా కదలడం, కదలకుండా ఒకచోట ఉండలేకపోవడం లేదా చేతులు, కాళ్లు కదుపుతూ ఉండటం కనిపించవచ్చు.**

**పనులను ముందుగా ప్రణాళిక చేసుకోవడం, క్రమబద్ధంగా పూర్తి చేయడం, ఒక పని నుంచి మరో పనికి మారడం కష్టంగా ఉండవచ్చు.**

## నాలుగు ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో ADHD ప్రారంభ సంకేతాలు ఏమిటి?

ఒకవేళ మీ పిల్లలు...



- చుట్టూ ఉన్న విషయాల వల్ల త్వరగా దృష్టి  మళ్లిస్తుంటే,
- అవసరమైనప్పుడు ఒకచోట కూర్చోవడం కష్టంగా ఉంటే,
- ఎదురయ్యే ప్రమాదాలను ఎప్పుడూ గుర్తించలేకపోతే,
- ఒక పని పూర్తి చేయకముందే మరో పనికి మారుతుంటే,
- తరచుగా చిన్న చిన్న ప్రమాదాలకు గురవుతుంటే,
- క్రమబద్ధమైన పద్ధతులకు భిన్నంగా పనులు చేయడానికి ఇష్టపడితే,
- వస్తువులను తరచుగా ఎక్కడ పెట్టారో మర్చిపోతుంటే

పిల్లల అవసరాలను బాగా అర్థం చేసుకుని, తగిన సహాయం అందించేందుకు నిపుణుల అంచనా తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. అయితే, ఈ సంకేతాలు ఇతర కారణాల వల్ల కూడా కనిపించవచ్చు. కాబట్టి, ADHDను నిర్ధారించడానికి నిపుణుల అభిప్రాయం తీసుకోవడం ముఖ్యం.

## ADHD ప్రారంభ సంకేతాలు కనిపిస్తే ఎవరిని సంప్రదించాలి?

**పిల్లల వైద్యుడిని (పిడియాట్రిషన్)**
**లేదా**
**డెవలప్‌మెంటల్ పిడియాట్రిషియన్**





**సైకాలజిస్ట్**
**లేదా**
**చైల్డ్ సైకియాట్రిస్ట్**

## ADHD ఎందుకు వస్తుంది?

**ADHD రావడానికి ఒకే ఒక్క కారణం ఉండదు.**
జన్యుపరమైన అంశాలు, మెదడు అభివృద్ధి, పరిసరాల ప్రభావం వంటి అనేక అంశాలు కలిసి దీనిపై ప్రభావం చూపవచ్చు. ADHD గురించి మరింతగా అర్థం చేసుకోవడానికి పరిశోధనలు కొనసాగుతున్నాయి.



**పరిశోధనల ప్రకారం, జన్యుపరమైన అంశాలు, మెదడు అభివృద్ధి, పరిసరాల ప్రభావం వంటి అనేక అంశాలు ADHDపై ప్రభావం చూపవచ్చు. ADHDతో సంబంధం ఉన్న కొన్ని అంశాలు ఇవి:**

- వంశపారంపర్య అంశాలు: తల్లిదండ్రుల్లో కూడా ADHD సంకేతాలు ఉండవచ్చు.
- జన్యుపరమైన పరిస్థితులు: న్యూరోఫైబ్రోమాటోసిస్, ఫ్రాజైల్ X సిండ్రోమ్ వంటివి.
- ఇతర నాడీ అభివృద్ధి వ్యత్యాసాలు: ఎదుగుదలలో ఆలస్యం, ఆటిజం, డిస్‌ప్రాక్సియా వంటి పరిస్థితులు ఉండటం.
- గర్భధారణ, పుట్టుకకు సంబంధించిన అంశాలు: పుట్టినప్పుడు తక్కువ బరువు ఉండటం లేదా నెలలు నిండకముందే పుట్టడం.
- గర్భధారణ సమయంలో కొన్ని పదార్థాలకు గురికావడం: మద్యం లేదా మాదక పదార్థాల ప్రభావానికి గురికావడం వల్ల మెదడు అభివృద్ధిపై ప్రభావం పడవచ్చు.



## ADHDను ఎలా గుర్తిస్తారు?

నిపుణులు చేసే సమగ్ర అంచనా ద్వారా పిల్లల ప్రవర్తన, అనుభవాలు ADHDకు సంబంధించినవేనా అనేది తెలుసుకోవచ్చు. ఇందులో భాగంగా:



- పిల్లవాడి అభివృద్ధి మరియు కుటుంబ చరిత్రను వివరంగా అర్థం చేసుకోవడం
- సమగ్ర వైద్య పరీక్షలు చేయడం
- పిల్లవాడి ప్రవర్తనను ఇంటి, పాఠశాల, సామాజిక పరిసరాలు వంటి వేర్వేరు సందర్భాల్లో గమనించడం
- ఇతర కారణాల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయేమో తెలుసుకునేందుకు వినికిడి మరియు చూపు పరీక్షలు చేయడం
- పిల్లల నేర్చుకునే విధానం, ఆలోచనా సామర్థ్యాలను పరిశీలిస్తారు.

**అంచనా తర్వాత వచ్చే ఫలితాలు**

- ADHD నిర్ధారణ అయితే, పిల్లలకు తగిన సహాయం, అనుకూలమైన పద్ధతులను పరిశీలిస్తారు.
- ADHD నిర్ధారణ కాకపోతే, పిల్లల ప్రత్యేక అనుభవాలు, ఇబ్బందులకు ఇతర కారణాలు ఏమైా ఉండవచ్చో పరిశీలిస్తారు

## ADHD నిర్వహణకు పరిశోధనల ఆధారంగా సూచించిన చికిత్సలు

**వివిధ చికిత్సలు, సహాయక పద్ధతులను సమన్వయంతో అనుసరించినప్పుడు ADHD నిర్వహణ మరింత సమర్థంగా ఉంటుంది.**
చికిత్సలు, మందులపై సూచనలు ఈ అంశాలపై ఆధారపడి ఉంటాయి:

- పిల్లల వయస్సు
- పిల్లల ప్రత్యేక అవసరాలు




తల్లిదండ్రుల సహకారంతో ప్రవర్తనా నిర్వహణ, పిల్లల అవసరాలకు అనుగుణంగా ఇంటి వాతావరణంలో మార్పులు చేసి, వారికి సహాయపడే పద్ధతులను అనుసరించడం.

చదువులో ప్రత్యేక సహాయం పిల్లల నేర్చుకునే విధానం, అవసరాలకు అనుగుణంగా చదువులో తగిన సహాయం అందించడం.

- **ప్రవర్తనా సహాయక పద్ధతులు:**

ఏకాగ్రత పెంపొందించుకోవడం, తమ స్పందనలను నియంత్రించుకోవడం, పనులను క్రమబద్ధంగా చేసుకోవడం, సమయాన్ని సరిగ్గా నిర్వహించడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి సహాయపడతాయి.

- **కౌన్సెలింగ్**

ముఖ్యంగా యుక్తవయస్సులో ఎదురయ్యే మార్పులు, సవాళ్లను అర్థం చేసుకుని ఎదుర్కోవడానికి తోడ్పడుతుంది. అలాగే, తమ గురించి అవగాహన పెంచుకుని, భావోద్వేగ శ్రేయస్సును కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

- **మందులు (వైద్యుడు సూచిస్తే మాత్రమే)**

మందులు ADHDను పూర్తిగా నయం చేయవు. అయితే, ఏకాగ్రత పెరగడానికి సహాయపడవచ్చు. దీనివల్ల థెరపీలు, అభ్యాస పద్ధతులు మరింత సమర్థంగా ఉపయోగపడవచ్చు.

- **స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ**

పిల్లల ప్రత్యేక అవసరాలను బట్టి సంభాషణ నైపుణ్యాలు, సెన్సరీ సమాచారాన్ని అర్థం చేసుకోవడం, శారీరక కదలికలకు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి సహాయపడతాయి.

**వయస్సును బట్టి అందించగల సహాయక పద్ధతులు**



### ప్రీస్కూల్ పిల్లలు (4–6 ఏళ్లు)

- స్వీయ నియంత్రణ, కార్యకలాపాల్లో ఆసక్తిగా పాల్గొనే నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రవర్తనా సహాయక పద్ధతులు ఉపయోగపడతాయి.
- ఈ వయస్సు పిల్లలకు సాధారణంగా మందులు సూచించరు.



### ప్రాథమిక, మిడిల్ స్కూల్ పిల్లలు (7–11 ఏళ్లు)

- ఏకాగ్రత, భావోద్వేగ నియంత్రణను మెరుగుపరచడానికి ప్రవర్తనా సహాయం.
- చదువులో సహాయం ద్వారా అవసరమైన వెసులుబాట్లు కల్పించడం.
- వైద్యుడు సూచిస్తే, పిల్లల అవసరాలకు అనుగుణంగా ఇవ్వడం.



### యుక్తవయస్కులు (12–18 ఏళ్లు)

- చదువులో సహాయం,అవసరమైన వెసులుబాట్లు కల్పించడం.
- వైద్యుడు సూచిస్తే, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఇవ్వడం.
- మార్పులను ఎదుర్కోవడానికి, స్వీయ అవగాహన పెంచుకోవడానికి కౌన్సెలింగ్ సహాయపడుతుంది.